కాంగ్రెస్ జాబితా రెడీ

- కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీ..
- రాష్ట్రంలో 13 స్థానాలకు అభ్యర్థుల ప్రకటించే ఛాన్స్
- ఢిల్లీలో హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్

4

జార్ఖండ్ గవర్నర్ కు తెలంగాణ గవర్నర్ గా అదనపు బాధ్యతలు

తెలంగాణకు నూతన గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా పుదుచ్చేరి ఎల్జీగా కూడా రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలను చేపట్టారు.

www.aksharadarbar.com

మంగళవారం 19, మార్చి 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :43 | సంపుటి :02 | పేజీలు : 06 | వెల : 06

కాంగ్రెస్ లో నామినేటేడ్ చిచ్చు..!

- మంత్రుల నియోజకవర్గాలకు మొండి చేయి..
- నామినేటేడ్ పోస్టులపై అసంతృప్తి..
- మాట మాత్రం చెప్పలేని కొండా సురేఖ ఆవేదన
- తనను ఓడించడానికి ప్రయత్నించిన జంగాకి ఎలా ఇస్తారని నాయిని ఆగ్రహం..
- కాంగ్రెస్ లో చిచ్చు రాజేసిన పదవుల పంపిణీ..
- పార్లమెంట్ ఎన్నికల ముందు తలనొప్పిగా నామినేటేడ్ పోస్టులు

02

నామినేటేడ్ పదవులు కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రాజేశాయి. . పార్లమెంట్ ఎన్నికలకు ముందు హస్తం పార్టీలో అసంతృప్తులకు తెర తీసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రుల నియోజకవర్గాలకు ప్రాధాన్యం దక్కకపోగా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రుల మధ్య ఆధిపత్య పోరుకు ఆజ్యం పోసింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. అయితే మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ కుడా చైర్మన్ ప్రకటన కనీసం మాచారం లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంత్రి , ములుగు ఎమ్మెల్యే సీతక్క నామినేటేడ్ పదవుల ప్రకటన సంబంధించి ఎలాంటి సమాచారం లేకపోవడంపై తన అనుచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, జంగా రాఘవరెడ్డికి నామినేటేడ్ పోస్టు కేటాయించడంపై పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఓటమి కోసం పని చేసిన వారికి ఎలా కేటాయిస్తారని పార్టీ పెద్దలను నిలదీసినట్లు సమాచారం. తనతోపాటు కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీఆర్ఎస్ తో చేతులు కలిపిన వ్యక్తికి ఎలా ఇస్తారని ప్రశ్నించినట్లు తెలిసింది. ఇక పార్లమెంట్ ఎన్నికలు కూడా ఆయనతో పనిచేయించుకోవాలని చెప్పి.. అక్కడి నుంచి బయటకు వచ్చినట్లు సమాచారం.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

ఎన్‌కౌంటర్

- గడ్చిరోలి అడవుల్లో పేలిన తూటా..
- పోలీసులు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- నలుగురు మావోయిస్టుల మృతి

2

పర్వతగిరిలో ప్రణీత్ కుదుపు

పర్వతగిరి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగ్రామం. స్టేషన్ గణపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సొంతూరు. దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి వీరిద్దరూ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తున్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్వతగిరికి ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా స్పెషల్ ఇంటిలిజెన్సీ బ్యూరో (ఎస్ఐబీ) డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసుతో పర్వతగిరి పేరు ఇప్పుడు రాష్ట్రస్థాయిలో తెరపైకి వచ్చింది. ఎస్ఐబీలో డీఎస్పీగా పనిచేసిన ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడం, పోలీసులు ఆయన్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

_ అక్షర దర్బార్, నిఘా విభాగం

04

- ఓ ప్రైవేట్ వ్యక్తి ఇంట్లో పనిచేసిన వార్ రూమ్
- ఫోన్ ట్యాపింగ్ చేశారనే కోణంలో విచారణ..
- స్థానికంగా ఇద్దరు పోలీసు అధికారుల పాత్ర !
- ఆ ఇద్దరు ఎవరనేది ఆసక్తికర చర్చ
- ప్రణీత్ ఎవరో తెలియదన్న ఎర్రబెల్లి..
- తనపేరు చెప్పాలని ఆయనపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రస్థాయిలో ఫోన్ ట్యాపింగ్ కేసుపై హాట్ టాఫిక్